


# ఊడలమఱ్ఱి

ఎం. రామకోటి

మఱ్ఱిచెట్టు రోజురోజుకీ ఊడలు దించుతూనే వుంది. దాని నానుకున్న వూరంత ప్రహరీగోడ మధ్య అద్దాల ఓడ లాంటి అందాల మేడలో ఆ వూళ్లో తిరుగులేని మోతుబరి – చలనంలేని చైర్మనుగారు నిషాలో ఖుషీగా మత్తు మత్తుగా పలవరిస్తూ వుంటారు. ఇంటి ముందు మఱ్ఱిచెట్టులాగే ఆయన పరపతి కూడా నాటుకుపోతోంది. మఱ్ఱిచెట్టులాగే ఆయనకూడా అనేకపక్షులకి ఆశ్రయమిస్తారు. ఆ పక్షులే చాలు ఆయనకీ రాత్రి వేళ్ళ హాయిహాయిగా తియ్యతియ్యగా గానం చెయ్యడానికి. వారి ఆశ్రయంలో అప్పారావుగారు పక్షిరాజు. చిన్నతనంలో పక్షిరాజు అప్పారావుగారి చేష్టల్ని చూసి మురిసిపోయిన వెలంపేట ప్రజానీకం వారికి రౌడీఅప్పారావని బిరుద ప్రదానం చేసింది. రానురాను ఆ నోటా యీ నోటాపడి అరిగిపోయి తరిగిపోయి లగిడీ సప్పారావని స్థిరపడి పోయింది,

అప్పారావుగారు దేశభక్తుడు. ఆయన దుస్తులే అందుకుసాక్ష్యం. దిగంతాలూ ఎగిరి తిరిగి యేగట్టు దాటినా యేపుట్ట ఎక్కినా తనగూటిని మరిచిపోకుండా సమయానికి మఱ్ఱికింద వాల్తారు. హాయిగా నీడపట్టున కాలక్షేపం చేస్తారు.

ఆ రోజు నేదో రాచకార్యంలో మునిగి పోయివున్నారు అప్పారావుగారు. దీర్ఘాలోచనాపరులై ఏదో పథకం వేస్తూ వేస్తూ, ఆ ప్రక్కనే వున్న కిళ్ళీ బడ్డీ

దగ్గరకి వెళ్ళేరు. కీళ్ళ కొట్టు యజమాని వేపు చూడనైనా చూడకుండా, రోడ్డు మీద నుంచి, రోడ్డుమీదనుండి చూపులు మరల్చకుండా బడ్డీలోకి చెయ్యి చాపేరు. ఆ పూళ్ళో ఆ చేతి కడ్డుందా! అసలా చెయ్యిని ఎరగని వాళ్ళెవరు? అలా చాపడంలో ఆ మహానుభావుని అంతరంగం తెలియనిదెవ్వరికి? గోల్డుఫ్లేకుసిగరెట్టొక్కటి ఘుమాయిస్తూఆకాశం మీంచి పారిజాతంలా ఆయన చేతిలోకి రాలిపడింది. ఆ చెయ్యి నిర్లిప్తంగా, నిర్లక్ష్యంగా పైకి వచ్చేసింది. గోల్డుఫ్లేకు పారిజాతాన్ని మొగలాయి పాదుషాలా తనివితీరా వాసన చూసి అతిసొగసుగా పెదాల మీదవుంచి, ఆ బడ్డీమీదే వారిలాంటి చక్రవర్తుల కోసం వెలుగుతున్న కొడిగుడ్డు బుడ్డిదీపంలో అంటీఅంటనట్టు చురక వేయించి గొప్ప లాఘవం ప్రదర్శించేరుఅప్పారావుగారు. గుప్పునపొగ పైకొచ్చింది చైర్మనుగారి కీర్తిలాగే. గోల్డుఫ్లేకు పారిజాతం ఘుమఘుమలాడింది. గుక్కపట్టిన వేదపండితుడిలాగ, దమ్ముపట్టిన అప్పారావుగారు తన్మయంలో వున్నారు. వారి కంటికి రోడ్డంతా సబ్బు బుడగల సినీమా స్వర్గంలా మారిపోయింది. వచ్చేపోయే ఆడవాళ్ళు గాలిలో తేలిపోయే హరివిల్లులాగ వంగి చెంగుమంటున్నారు. అంతమంది దేవకన్యల్లో యెవరూ ఆయన చూపు నరికట్టలేదు. ఇంతలో ఓ నల్ల బొమ్మ ప్రాణం పోసుకుని ఆయన కంటిముందు కదిలిపోయింది. యెవరో చురకత్తితో వెన్నుమీద చరిచినట్టు ఒక్క క్షణం వులికిపడ్డారు. పెదాల మధ్య పారిజాతాన్ని మనసారా మరోసారి అనుభవించి బరువుగా ముక్కులోంచి పొగలాంటి పరిమళాన్ని వెదజల్లుతూ, నేలమీద విసిరేసి కసితీరా బూటుకాలితో నలిపి పారేసేరు అప్పారావుగారు, ఆయన కాలికింద అలా ఎన్ని పారిజాతాలు నలిగిపోయాయో ఎవరు చెప్పగలరు? ఆకాశం మీద చుక్కల్ని లెక్కపెట్టడం ఎవరికి తరం? ప్రాణం పొయ్యబట్టే నల్లబొమ్మ నడుస్తోంది. చేతికందడం మానేసింది. ప్రాణం తీసేస్తే సరి మళ్ళీ బొమ్మలా నిలబెట్టెయ్యొచ్చను కున్నారు. నాలుగంగల్లో ఆ అంగనని – జీవించిన నల్లబొమ్మని –చేరుకున్నారు.

"సిలకా....గోరింకా!"

పలకరించేరు సాహిత్య ప్రియులు అప్పారావుగారు. సంగీతమంటే చెవికోసుకుంటారు. నల్లబొమ్మ గతుక్కుపడి ఆగిపోయింది. చింపిరి సిగముడిలోనూ, పావురంలాంటి మెడలోనూ కాకిబంగారాన్ని జిగేల్మనిపిస్తూ మొహం తిప్పకుండానే వోరగా కోరగా చూస్తూ....

"కులికే పకాపకా....ఏటి సంగతి?"

అంటూ పద్యపాదం సమయస్ఫూర్తితో పూరించిన శతావధానిలా ధీమాగా చిరునవ్వు పారేసింది.

"అదే నే నడిగిదీని....ఏటి సంగతి జోరెక్కువైంది"

"ఏటుంది....ఏటీనేమూ"

"ఏటీనేదేం?....ఎల్లెవా?.... నాతే కొడతన్నవు జల్లా!"

"ఎక్కడి జల్లాలి?"

(మిగతా 84 వ పేజీలో)

# ఊరిడలమఖ్రి

(104 వ పేజీ తరువాయి)

"ఎక్కడికా? . ఏటెరగనట్టే ఏస్త న్నావు .. టక్కులేస్తంది టక్కులు"

"ఏటా నీగోల?"

"అవును గోలే నీకూ....ఆల్లెందుకో కవురంపినారట....ఎల్లేవా?"

"ఒవులూ....ఎక్కడికో ఏటో...."

"పోలీసు ఉసనికి"

"ఉసనికాడికా... నా నెందుకెల్లాల? ఎల్లను....ఎందుకెల్లాలేటి?"

"నానొప్పినందుకే"

"నువ్వు సొపితే... బూదేవత మీదూ దద్దవేటి....నా నెల్లను"

"ఆబ్బో సికూతమా దిరిందే ..ఒవులు కోసం ఎలావే....నువ్వూ నిన్ను పుట్టిం చిన బమ్మదేవుడూ ఎల్లాల .... ఎందు కెల్లవో నానూ సూత్తాను."

"సూడు... సూ పేటి సేత్తవు?"

"ఏటి సేత్తనా .... సూద్దుగాని.... ఓడితో బెగుల్తున్నవో ఎరికుందా?"

"ఆఁ.... లగిడీ సప్పిగాడితో?"

కాతరు లేకుండా సమాధానం చెప్పి బిరుసగా తలవిసిరి వంక నవ్వు పారే సింది. ఆత్మ గౌరవం దెబ్బతిన్న అప్పారావు గారు కోపం పటలేక పోయేరు. పళ్ళు పటపపట లాడించేరు,

"మాటల్సరిగ్గా రానియ్యే నంజా.... యూతు కాంగిరీసు పెసిడెంటుతో తెల గాటా లాడతన్నవు.... ఎరికామనపేర్నె బితో...."

"పిట్టల్నిల్తాంవు.... అంతేనా? .... నేను పిట్టనికా నా పెసిడెంటూ"

విరగబడి నవ్వింది నల్లబొమ్మ. కుత కుత లాడిపోయేరు పెసిడెంటు అప్పా రావుగారు చురచురచూసేరు. పాములా మెలికలు తిరిగింది నాలిక. బుస్సు మన్నారు.

"జతకూడి లొట్టలేస్తన్నడంట .... ఒవుడాడు?"

"ఒవుడో....నీకెందు కాడూసు?"

"అకా గిరాకీ యినేయిను....ఎలం నేట సరుకువి ఆ పేటకి బూరాజాన్నేను. నానొప్పిన టినాలం, ఒవుడాడు సొప్పు. నేకపోతే మక్కలిరగదంతాను."

ఓయబ్బో! పయిలిమాను. నీ కీళ్ళి రగ బొడుస్తాడు. ఎలాగ్రి ఎర్రిమొగవాఁ"

వెక్కిరిస్తూ మూతి తిప్పుకుంది. కళ్ళల్లోంచి నిప్పులు చెరిగింది. పైట చెంగు నడుంమీద చుట్టబెట్టుకుంటూ సవాలు చేస్తూ ముందు కురికింది. అప్పా రావుగారు అడుగులు వెనక్కి వేసేరు. మట్టినీళ పట్టుకు చేరిపోమాను. గజగజ లాడిపోయింది మట్టి. భూదేవి కుంగి పోయిన టనిపించింది అప్పారావుగారికి. ఆ గ్రామానికి సింహం ఆయన అధి కారం హడిలిపోయింది. పరపతి కూలి పోయే తరుణం అది. చేజారిపోయే సర్వస్వాన్నీ చిక్కబట్టుకోవాలని, తమ హయాం నిలబెట్టుకోవాలని కార్య సూరులై మనమ్సు నిలదొక్కుకుని ముందు కురికేరు. ఆగిపోయిం దాద కూతురు.

"తెగ నీలుగుతున్నవు, ఓట్టే సూస్కునే?"

"నిన్ను సూసుకునే రామాయి దారోడా"

"అట్లాయే దార్లోకి.... మరైతే ఎందుకెల్లవంట ?.... ఆల్లదాలికిచ్చి"

ఎల్లను.... నావియ్యాను.... నాయిస్టం ...."

"నీయిష్టంవ్వో కిక్కా వేశీ బోడిష్టం"

"నా యిస్టం కాపోతే నీయిస్టంవేటి ?"

"ఆం....నా యిష్టవేం .... నేకపోతే"

"నేకపోతే ... ?"

"ఎరగవేటి....వారం పొద్దయింది. ఎగ్గొడతన్నావు.... మొన్నబేరంలో వోటా ఎట్టిమరీకమలు"

"ఇదేటి సుంకంవేటి ... నా నెట్టను.... నూకాలమ్మ మొక్కునాగ....బాగుంది... ఆ ఆం"

"ఏటే తెగ పేల్తన్నావూ ?"

"అవును ...నీ పెత్తవేట్రా మాకు. బోడిపెత్తనం. అసెల్తే పోలీసులూ యిటుస్తే నువ్వూను..నల్లుల్లాగ పీల్చుకు తినేస్తున్నరు....నీ సీతపురుగులు .... ఎందుకియ్యాలేం ?"

"ఎందుకా ? ఎరగవేటి....మనపేటకి పందే..పందెలా కూడద్ది నువ్వో నువ్వో కానీ పరకా ఏత్తే దబ్బొందద్ది. అందుకే మీ బాగోగులు మామీదేసుకుంతాం. మీ జోలికి పోలీసునా కొడుకులు రాకుండుండాలంటే ఆల్ల మూతులు కట్టెయ్యాలి. ఆల్లకి మనవంటే బెదురుండాలి. పెద్ద పెద్దోల్తో సమ్మంవుండాలి, అందుకోసం మన పైర్మేను సల్లగుండాలి. ఎలక్సన్లో మనపేరు .... ఏటీ అండే....ఏటో అనుకునేవు....మన పేరు మోగాలి... ఇదంతా నాకోసమంటే ఎట్టిముండా? నా కేదో దారగోపివట్టేడుస్తున్నవు....వుత్తినే యిస్తున్నవేటి?"

"ఉత్తినే కాక మరేటి....బిల్లగుసుంవుల్లాగ నీ ఎదాన్న గొట్టాల.... మీ కచ్చునాన్నవేట్రా ?....కస్టార్జితం.... మీ ఎలక్సన్లకనీ ... సరదాలకనీ.... మేం సందాలెత్తాల్రా?....హవ్వ!...సిగ్గుమాల్నెదవల్లాలా !"

"నోర్మూయ్యే పొగరుమోతా........ మనిసిపాట్లోలికి ఆశీలియ్యవంటే యిదీ అలాగేనే మీకోసం వూరికేనే పాటడతాంవాం? మా కింకేదీ పనేపాటా నేనట్టే"

"మూత్తాల్రా మూత్తా....లోకుం కోడై కూతంది.... దానోన్నరు మూయించరా సేతనైతే....యీడి కాసీ లియ్యాలంట ఆసీలు ...లగిడీ సెదవ!"

"ఏడిసేవు....యిత్తావా యియ్యవా?"

"ఓడ్రానువ్వో .... యియ్యను .... ఏం చేత్తావు ?"

"ఏం చేత్తానా ? .... బిగిలి కొడతానే బిగిలి ... సూడుకుక్కల్లాగ పారొస్తరు పోలీసోలూ .... సరదాగా వుండేటి .... మేస్రీటూ .... కోరుటూ ....కటకటాలూ సూసుకో ...."

బెదిరించ బోయే రప్పారావుగారు. దూరంగా కారుహారన్ వినబడి అటుపిపే చూస్తూ అప్రయత్నంగా,

"ఈ కత్తులబోనుకంటే .... ఆదే నయ్యం"

యాదాలాపంగా అనేసింది నల్లబొమ్మ.

"నంజా .... పూర్కుంటే యిరగబడిపోతన్నావు .... కక్కే — వోటా ముందుకక్కే"

అంటూ పైటచెంగులాగి మందలించబోయేరు అప్పారావుగారు మబ్బులా

వురిమింది నల్లబొమ్మ తొందరపడింది. వెయ్యి జారిపోయి, అప్పారావుగారి చెంప మీద తళ్ళుక్కుమని మెరిసింది. లోకం ఆకుపచ్చని స్వర్గంలా కనబడిందాయనకి తెల్లబోయి కొంగు విడిచి పెట్టేశారు. కళ్ళు చింత నిప్పుల్లా మండిపోయేయి, నల్లబొమ్మ ఒణికిపోయింది. జాలిపోతా నేమే అని భయపడిపోయి వెనకాముందు చూసుకోకుండా రోడ్డు కడుగ్గా పరుగు ఎత్తింది. దూరంగా వినబడ్డ హారను మోత దగ్గిరబడింది. కాళ్ళకి అడ్డం పడే కుచ్చెళ్ళు కంగారుగా సవరించుకుంటూ తడబడి, తొట్రుబడిపోయి చెవిలో గూడు కట్టుకుని గింగురుమనే కారు హారను వినిపించుకోలేదు. నల్లబొమ్మ నల్ల సిల్కు చీరలో నిగనిగలాడే పడుచుపిల్లలా, గుర్రుమనే నల్లపిల్లిలా, కీచుమంటూ, బుర్రుమంటూ ఛైర్మన్‌గారి నల్లకారు హఠాత్తుగా ఒక్కకుదుపిచ్చి ఆగిపోయింది. నల్లబొమ్మ కిందపడిపోయింది. మడ్‌గారు గీరుకుపోయి కొద్దిగా కాలిమీద రక్తం చిమ్మింది.

"ఓలమ్మో లమ్మో....సచ్చిపోనానే. సంపేసినారు. దిక్కుమాలోలు" అంటూ కారుముందు పడిపోయి నల్లబొమ్మ గగ్గోలు పెట్టి, కుంటుకుంటూ లేచి, రక్తం తుడుచుకుంది.

"హమ్మో రకతం రకతం. నీజిమ్మడి పోనూ నీకేం పోయేకాలఁ వొచ్చిందిరా ?"

అని డ్రైవర్ని శాపాలుపెడుతూ ముందుకివెళ్ళి హుంకరించింది. కారు కుదుపుకి, జేరబడిన యినప చట్రానికి ఢీకొని ఛైర్మనుగారిబుర్ర బొప్పికట్టింది 'అమ్మా' అంటూ తల్లిగార్ని తలుచుకొని తల తడుముకుంటూ ఏం జరిగిందా అని కారులోంచి తొంగి చూసేరు ఛైర్మనుగారు. రోడ్డుమీద జనం ప్రమాదమేదో జరిగిపోయిందని అప్పుడే గుమిగూడుతున్నారు నల్లబొమ్మ దుమ్మెత్తిపోసే ప్రయత్నంలో వుంది. డ్రైవరు తెల్లటోపీ సద్దుకుంటూ, అల్లరౌతుందనే భయంతో ముందుకాళ్ళ బంధం వెయ్యాలని నల్లబొమ్మమీదే నేరంమోపుతూ కసురుతున్నాడు.

"పైకెల్లాల్నందేటే బొకిలీసుగుంటా కల్నెత్తిమీది కెల్లి నయ్యేటి ?

కారుగడ్డం పడతన్నవు....తప్పుకో. ఎక్కించీగల్ను........"

"నీకానాకురా....కల్నెత్తికెల్నియ్యి? కాల్లెక్కినోడికేరా కల్లు పొర్లుగమ్ము తయ్యి.... ఓ సోసి టోపీ ఎట్టుకోగానే మారాజై పోనట్టు మిడిసి పడతన్నవు. గుడ్లూడ పీకీగల్ను సొగడమోతు సచ్చినోడా. నిచ్చేపం నాటి కాలిరగ్గొటీపి.... పై పెచ్చు... హమ్మోరకతం... రకతం సూడండన్నోయిం ... సూడండి బాబూ"

"కొంచెం మనుషుల్ని చూసుకునడే పిల్లా.... నువ్వు చచ్చి నాప్రాణంతీసేదానివి"

మధ్యలో మాట కలిపేరు. వెనకసీటులోంచి తొంగి చూస్తున్న ఛైర్మనుగారు. చుట్టూ చేరిన జనం పలు విధాలుగా నొచ్చుకుంటున్నారు. వ్యవహారం ముదిరి అల్లర్లోకి దిగే ప్రమాదం వుందని యిట్టే పసికట్టేసేరు ప్రతిభాశాలి. తల తడుముకుంటూ కోటు జేబులోంచి పది

రూపాయల నోటొకటి తీసి చేతబట్టుకుని రెపరెపలాడిస్తూ అభిమానం పుట్టిపడుతూ నల్ల బొమ్మని పలకరించేరు.

"విక్షేపంలాంటి కాలువిరిగిపోను.... యింకా నయంలే....ఊఁ ....తీసుకో.. కట్టు కట్టించుకో...తీసుకో పో....గోల చెయ్యకు... వెళ్ళు"

అని నోటందిస్తూ చిటికలో మార్చే పేరు రంగస్థలం రంగుని. ఎవ్వరూ నోరెత్తలేదు. తల తడుముకుంటూ తన వేపే చూస్తూ పలకరిస్తున్న పెద్దమనిషిని చూసి నివ్వెరబోయింది నల్ల బొమ్మ. ఆయన కోటుమీద మెలతబడి మిసమిస లాడే సంపెంగ నాగులాంటి జరీ కండు వాని చూసి మూగదై పోయింది. ఇంతలో గుండెలు కవుకుకుంటూ పెద్దమనిషి కారుకేదో ప్రమాదం జరిగిపోయిందని దొమ్మీలోంచి దూసుకొచ్చి రంగంలోకి వురికేరు అప్పారావుగారు. ఛైర్మనుగారి కళ్ళు మిలమిలలాడేయి.

"ఏం అప్పారావూ .... నువ్వుండేనా యిదంతానూ....చూడు పాపం ఆ పిల్ల కారుకింద పడిపోనూ .... చూడేదో .... మందదీ వేయించు....చూడు."

అవకాశాన్ని పూర్తిగా వినియోగించి ముక్తాయించేరు ఛైర్మనుగారు. "ఎంత మాట బాబూ....అదంతా నాను సూసు కుంటాను. తమరు దయిసేయించండి."

అంటూ ఛైర్మన్‌గారి చేతిలో పది రూపాయల నోటు గెద్దలా తన్నుకు పోయేరు పక్షిరాజా అప్పారావుగారు. మాటపడిపోయి నోరు వెల్లబెట్టుకుని యిదంతా విస్తుపోయి చూస్తున్న నల్ల బొమ్మవేపు తిరిగి.

"బాబుగోరికి దండాలెట్టే గుంటా.... బతికిపోనావు పానం దానంచేసిన మారాజులు.... బొప్పికట్టినా పదిరూపాలిసిరి పారేసిన్రు.... దరమరాజు........ ఆదే వుదారవంటే.... అలాగుండాలి తమరు రెల్లండి బాబూ నాను సక్కాంబెట్టు కుంతను."

అని పది రూపాలనోటును దుటికి తగిలిస్తూ వంగి సలాంచేస్తూ సాగనం పేరు ఛైర్మన్‌గార్ని. జరినాగుని మెడ మీద సర్దుకుంటూ బరువుగా వూపిరి పీల్చి, గుంభనంగా ఉస్సురంటూ, కారుని పోనివ్వమన్నారు ఆ వూరి పరమేశ్వరులు-చలనంలేని ఛైర్మన్‌గారు. నల్ల పిల్లిలా మెత్తమెత్తగా చిందులేసి ముందుకు దూకింది కారు. నల్లసిల్కు చీరలో పడుచు పిల్లలా వయ్యారంగా, మర్రిచెట్టు చుట్టూ వొంపులు తిరిగి వూరంత ప్రహరీలో దూరిపోయి మునిగి పోయింది. గారిడీ అయిపోగనే పలచబడేట్టు గుమిగూడిన జనం యెవరి మట్టుకువాళ్ళు వెళ్ళిపోయేరు. పదిరూపాయల నోటు అప్పారావుగారి పెదాల మీదకి ఒరిగి రెండు ముద్దుల నందుకుంది. పదిలంగా ముడుచుకుపోయి ఆయన మనీపర్సులో దాగుండి పోయింది. నిండుగా గాలిపీల్చి, బోరవిరుచుకుని, నల్లబొమ్మవేపు చూసి కనుబొమ్మలెగరేసేరు, చిన్న నవ్వు పారేస్తూ లేని మీసం మెలివేశారు. పట్టలేని ఉక్రోషంతో పెదీల్మని పగిలిపోయింది నల్లబొమ్మ.

"సీ కక్కూన కూటికెగబడే పచ్చు కుక్కా .... సిగ్గుమాల్నోడా జిలాయి సచ్చినోడా."

మెటికలు విరుచుకొని, దుఃఖం ఆపుకోలేక బావురుమంది. అక్కను వెళ్ళబోస్తూ, అసహ్యాన్ని కక్కుకుంటూ తుబుక్కున ఉమ్మింది. ఆ రవాలు అపసృతులు. అవి వినలేరు సంగీత ప్రియులు అప్పారావుగారు. 'చిలకా గోరింకా' అన్న సినిమా పాటని శ్రావ్యంగా వూలేసుకుంటూ వెళ్ళిపోయేరు. తన ఈదురు మరింత నాటుకుపోయిందని ఊడలమఱ్ఱి రివ్వురివ్వుమంటూ కొమ్మలు జాపించింది. అద్దాల ఓడలాంటి అందాల మేడలో పాతుకుపోయిన చైర్మనుగారు కైపెక్కి నిషాలో తన కుడిభుజాన్ని చూసుకుని 'సెభాష్' అని అభినందిస్తూ చరుచుకున్నారు. మఱ్ఱి ఊడల్ని దించుతూనేవుంది. సముద్రం మొఱ్ఱోమంటూనేవుంది. అయినా వినేదెవరు? ఎవడిక్కావాలా గోల—

---

ఒకానొక మంత్రిగారికి కొంచెం ఒంట్లో నలతగా ఉంటేనూ, డాక్టరుగారికి కబురుచేయించి మంత్రిగారిని పరీక్షింపించేరు. డాక్టరుగారు తత్కాలోచితమైన చికిత్స చేస్తూ, ఎందుకేనా మంచిది, ఓ సీసాలో పోసి మూత్రం పంపండి, పరీక్షార్థం అని చెప్పి వెళ్లారు.

సరే, సీసా నింపేరు. పెర్సనల్ సెక్రటరీ కిచ్చేరు. వారు డిప్యూటీకి, వారు అసిస్టెంటుకీ, వారు జూనియర్‌కీ, ఇలా యివ్వగా యివ్వగా, ఆ సీసాని డాక్టరుగారికి అప్పగించే పని చివరికి మినిష్టరుగారింట్లో స్వంతవ్యవహారాలు చూస్తూండే ఫిమేల్ ఎటెండెంట్‌మీద పడింది.

ఆవిడ ఇంట్లో పన్లన్నీ చక్కబెట్టుకుని డాక్టరు దగ్గిరకి ప్రయాణమై వెళుతూ వుండగా కాలుజారి పడి, (దెబ్బేం తగల్లేదు లెండి) సీసా తిరగబడి, అంతా నేల పాలయింది.

మళ్లా మినిష్టరుగారిని శ్రమపెడితే సరిపోతుందా, పెర్సనల్ సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ, అసిస్టెంటు సెక్రటరీ – ఇంకా యింకా చాలమందిని శ్రమపెట్టాలికదా అని, ఆవిడ కుశాగ్రబుద్ధితో, తనే ఆ లోటు భర్తీచేసి, డాక్టరుగారి దగ్గర సీసా యిచ్చేసి చక్కావొచ్చింది.

మర్నాటికల్లా డాక్టరుగారి లేబరేటరీ నుంచి రిపోర్టు —

"గర్భిణి. మూడు నెలలు."

---

